# దాత యొక్క పిల్లలుగా అయ్యి అందరికీ సహయోగం ఇవ్వండి ..... 26-1-83

అందరికీ సహయోగం ఇవ్వడానికి నిమిత్తం చేసేటువంటి, సదా దాత శివబాబా తన యొక్క సేవాధారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన సేవాధారి సహయోగులను కలుసుకునేటందుకు వచ్చారు. ఎలా అయితే బాప్‌దాదా ఉన్నతోన్నతస్థితిలో స్థితులై అనంతమైన సేవకి నిమిత్తం అయ్యారో అదేవిధంగా మీరందరు కూడా ఉన్నతోన్నత సాకార స్థానంలో స్థితులై అనంతమైనసేవకి నిమిత్తం అయ్యారా! ఈ స్థానంపై అందరి దృష్టి ఉంది. ఎలా అయితే బాబా యొక్క యదార్ధస్థానం తెలుసుకోలేనప్పటికీ అందరి దృష్టి ఉన్నతంగా అంటే పైకి వెళ్తుంది కదా అదేవిధంగా సాకారంలో సర్వాత్మల యొక్క దృష్టి ఈ మహాన్‌స్థానంపైనే వెళ్తుంది మరియు వెళతాది కూడా! "ఎక్కడ ఉంది" ఇప్పటి వరకు ఇదే పరిశోధనలో ఉన్నారు. ఏదోక శ్రేష్టమైన గమ్యం లభిస్తుంది అనుకుంటున్నారు. కానీ ఆ స్థానం ఇదే, దీనిని గ్రహింపచేయడానికే నలువైపుల పరిచయం ఇచ్చే సేవ అందరు చేస్తున్నారు. ఈ అనంతమైన విశేషకార్యమే ఈ సేవను ప్రసిద్ధం చేస్తుంది - కలుసుకోవాలి, పొందాలంటే ఇక్కడి నుండే అని ప్రసిద్ధం అవుతుంది. ఇదే మన శ్రేష్టగమ్యం, విశ్వంలో ఈ శ్రేష్ట మూల నుండే సదాకాలికమైన ప్రాణదానం లభిస్తుంది. ఇలా ఈ అనంతమైన కార్యం ద్వారా విశాలరూపంతో ఈ కార్యం ప్రత్యక్షం అవ్వాలి. ఎలా అయితే భూమి లోపల దాగి ఉన్న లేక అణిగి ఉన్న వస్తువులు అకస్మాత్తుగా దొరికితే సంతోషంతో అన్ని వైపుల ప్రచారం చేస్తారు కదా అదేవిధంగా ఆధ్యాత్మిక ఖజానాలు లభించే ఈ స్థానం ఇప్పుడు గుప్తంగా ఉంది, దీనిని అనుభవం యొక్క నేత్రం ద్వారా పోగొట్టుకున్న, దాగి ఉన్న గుప్త ఖజానా యొక్క స్థానం లభించింది అని అనుభవం చేసుకుంటారు. నెమ్మది నెమ్మదిగా అందరి నోటి నుండి అక్కడ ఇంత శ్రేష్ట స్థానం ఉంది అనే మాట వస్తుంది. దీనిని ఎక్కువగా ప్రత్యక్షం చేయండి. విచిత్ర బాబా, విచిత్ర లీల మరియు విచిత్ర స్థానాన్ని చూసి సంతోషిస్తారు. అద్భుతమైన కార్యం, అద్భుతమైన విషయం అని అందరి నోటి నుండి వింటారు. ఇలా సదాకాలికంగా అనుభవం చేయించడానికి ఏమేమి తయారుచేసారు!

హాల్ తయారుచేస్తున్నారు, హాల్‌తో పాటు నడవడిక కూడా మంచిగా ఉందా? హాల్‌తో పాటు నడవడిక కూడా చూస్తారు కదా! హాల్ మరియు నడవడిక రెండూ విశాలంగా మరియు అనంతంగా ఉన్నాయి కదా! కూలివారు మరియు పెద్ద పెద్ద ఇంజనీరులు ఇద్దరి సహయోగం మరియు సంఘటన ద్వారా హాల్ యొక్క సుందర రూపం తయారయ్యింది ఒకవేళ కూలిపని చేసేవారు లేకపోతే ఇంజనీరులు మాత్రం ఏం చేస్తారు! వారైతే కాగితంపై ప్లాన్స్ గీస్తారు కానీ కూలివారు లేకుండా అది ప్రత్యక్షంలోకి రాదు. ఎలా అయితే స్థూల సహయోగంలో అందరి వ్రేలుతో హాల్ తయారయ్యిందో అలాగే హాల్‌తో పాటు విశేష నడవడిక చూపించడానికి విశేష స్వరూపాన్ని ప్రత్యక్షంలో చూపించండి. కేవలం బుద్ధిలో సంకల్పం చేయటం కాదు. ఎలా అయితే ఇంజనీరుల బుద్ధి యొక్క సంకల్పం మరియు కూలివారి కర్మ యొక్క సహాయంతో కార్యం సంపన్నం అయ్యిందో అలాగే మనస్సు యొక్క శ్రేష్టసంకల్పంతో పాటు కర్మ ద్వారా కూడా విచిత్ర నడవడిక యొక్క అనుభవం అవ్వాలి. ప్రత్యక్షస్వరూపం కర్మ ద్వారానే కనిపిస్తుంది. ఇలా నడవడాన్ని మరియు చేయడాన్ని సంకల్పం, మాట ద్వారా, చేతుల ద్వారా, పాదాల ద్వారా సంఘటితంగా

Created by Universal Document Converter

విచిత్ర స్వరూపాన్ని చూపించే ధృఢసంకల్పం చేసారా? ఇటువంటి నడవడిక యొక్క పటాన్ని తయారు చేసారా? కేవలం మూడువేల మంది సభగా కాదు, మూడువేల మందిలో సదా త్రిమూర్తి కనిపించాలి. ప్రతి ఒక్కరి ద్వారా వీరు బ్రహ్మ సమానంగా కర్మయోగులు, విష్ణు సమానంగా ప్రేమతో మరియు శక్తితో పాలన చేసేవారు మరియు శంకరుని సమానంగా తపస్వీ వాయుమండలం తయారుచేసేవారు అని అనుభవం అవ్వాలి. ఇలా స్వయంలో సర్వశక్తుల యొక్క స్టాక్ జమ చేసుకున్నారా? ఈ ఖజానా నిండుగా చేసుకున్నారా? ఈ స్టాక్ పరిశీలన చేసుకున్నారా? లేక పరిశీలన చేసుకోవడానికి సమయం లేనంతగా అందరు బిజీ అయిపోయారా?

సేవ యొక్క అవినాశి సఫలత కొరకు స్వయం యొక్క ఏ విషయం యొక్క పరివర్తన యొక్క ఆహుతి చేస్తారు? ఇలా మీకు మీరు ప్లాన్ తయారుచేసుకున్నారా? దాత యొక్క పిల్లలగా అయ్యి అందరికీ సహయోగం ఇవ్వటమే అన్నింటికంటే ఉన్నతమైన కానుక. పాడైపోయిన కార్యాన్ని, పాడైపోయిన సంస్కారాలను, మూడ్ పాడైపోయిన వారిని శుభభావనతో మంచిగా చేయటంలో అందరికీ సహయోగం చేయటమే ఉన్నతమైన దానం. వీరు ఇది చెప్పారు, ఇది చేసారు, ఇలా చూస్తూ, వింటూ, అర్ధం చేసుకుంటూ కూడా మీ సహయోగం యొక్క స్టాక్‌తో పరివర్తన చేయాలి. ఎలా అయితే ఎక్కడైనా స్ధానం ఖాళీగా ఉంటే ఆల్‌రౌండ్‌సేవాధారులు సమయానుసారం ఆ స్ధానాన్ని నింపేస్తారు అలాగే ఎవరిలో అయినా ఏదైనా లోపం అనుభవం అయితే మీ సహయోగంతో ఆ ఖాళీని నింపండి. దీని ద్వారా ఇతరుల యొక్క లోపం కూడా ఇతరులకెవరికీ అనుభవం అవ్వకూడదు. దీనినే దాత పిల్లలుగా అయ్యి సమయానికి వారికి సహయోగం యొక్క కానుక ఇవ్వటం అంటారు. వీరు ఇది చేసారు, ఇలా చేసారు అని ఆలోచించడం కాదు కానీ ఏది అవ్వాలో అది చేస్తూ ఉండండి. ఎవరి లోపం చూడకూడదు కానీ ముందుకు వెళ్తూ ఉండాలి. చాలా మంచి ఏమిటి అని కేవలం ఆలోచిస్తూ ఉండటం కాదు కానీ చేయాలి. దీనినే విచిత్ర నడవడిక యొక్క ప్రత్యక్షత అంటారు. సదా మంచే జరుగుతుంది మరియు సదా మంచే చేస్తూ ఉండాలి - ఈ సమర్ధ సంకల్పాన్ని వెంట ఉంచుకోండి. కేవలం వర్ణించడం కాదు కానీ నివారణ చేస్తూ నవనిర్మాణ కర్తవ్యం యొక్క సఫలతను ప్రత్యక్షరూపంలో చూస్తూ మరియు చూపిస్తూ ఉండండి. ఇటువంటి తయారీ చేస్తున్నారు కదా, ఎందుకంటే అందరి బాధ్యత అయినప్పటికీ విశేషంగా మదువనం నివాసీయులపై బాధ్యత ఉంటుంది. డబల్ బాధ్యత తీసుకున్నారు కదా! ఎలా అయితే హాల్ యొక్క ప్రారంభోత్సవం చేసారో అలాగే నడవడిక యొక్క ప్రారంభోత్సవం అయ్యిందా? అది కూడా రిహార్సల్ అయ్యిందా, లేదా! రెండింటి కలయిక జరిగినప్పుడే నలువైపుల సఫలత యొక్క నగాధా మ్రోగుతుంది. ఎంత ఉన్నతమైనస్ధానమో అంతగా నలువైపుల ప్రకాశం వ్యాపిస్తుంది. ఇది అన్నింటికంటే ఉన్నతమైన స్ధానం అనే మాట నలువైపులకి వ్యాపించాలి దీని కొరకు లైట్‌హౌస్‌గా మైట్‌హౌస్‌గా అవ్వాలి. మంచిది.

సదా స్వయాన్ని ప్రతి గుణం, ప్రతి శక్తి సంపన్నంగా చేసుకుని అందరికీ సాక్షాత్ బాబా యొక్క స్వరూపాన్ని సాక్షాత్కారం చేయించేవారికి, సదా విచిత్రస్థితిలో స్థితులై సాకార చిత్రం ద్వారా బాబాని ప్రత్యక్షం చేసేవారికి, ఉన్నతోన్నతస్థితి ద్వారా ఉన్నతోన్నత స్ధానాన్ని ఉన్నతోన్నత ప్రాప్తుల యొక్క ఖజానాను ప్రత్యక్షం చేసేవారికి, అందరి మనస్సు నుండి లభించింది, పొందాము అనే పాట రావాలి అనే శుభభావన, శుభకామన ఉంచుకునే - ఈవిధమైన సర్వశ్రేష్ట అనంతమైన సేవాధారులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter